## క్లుప్తంగా

### శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

శావల్యాపురం: శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వినుకొండ రూరల్ సీఐ ఉప్పుటూరి సుధాకర్ అన్నారు. స్థానిక పోలీసు స్టేషన్‌ను శుక్రవారం సందర్శించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని పోట్లూరులో ఈనెల 15న నిర్వహించనున్న శ్రీప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్ల వేడుకలకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఆయన వెంట ఎస్‌ఐ గల్లా రవికృష్ణ ఉన్నారు.

### వంతెన పనులకు శ్రీకారం

శావల్యాపురం: మండలంలోని వయ్యకల్లు గ్రామంలో రూ.10 లక్షల నిధులతో నూతన కల్వర్టు పనులు ప్రారంభించినట్లు పంచాయతీ రాజ్ ఏఈ కె.వెంకటేశ్వరస్వామి శుక్రవారం తెలిపారు. వయ్యకల్లులోని ఎస్సీ కాలనీలో 15 మీటర్ల పొడవు, 5 మీటర్ల వెడల్పు కలిగిన వంతెన పనులు 15 రోజుల వ్యవధిలో పారదర్శకంగా పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టామన్నారు.

### మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ



వినుకొండ(నూజెండ్ల): స్థానిక జాషువా కళా ప్రాంగణంలో నాబార్డు ఆర్థిక సహకారంతో నేచురల్ హెల్త్ కేర్ సొసైటీ సెక్రటరీ ఎస్.భగవాన్‌దాస్ ఆధ్వర్యంలో ఇటీవల పలు విభాగాల్లో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా నాబార్డు గుంటూరు జిల్లా డీడీఎం కేఆర్‌డీ కార్తీక్ మాట్లాడుతూ బ్యూటీషన్ స్కిల్, తేనే తయారీ, ఆర్టిఫిషల్ జ్యూయలరీ విభాగాల్లో మహిళలకు శిక్షణ ఇచ్చి వారికి సర్టిఫికెట్లను అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో 30వ వార్డు కౌన్సిలర్ షేక్ షకీలా, రీసోర్సు పర్సన్ జి.లక్ష్మీప్రభావతి పాల్గొన్నారు.

### పోలీస్ సిబ్బందికి క్యాప్స్ అందజేత



నరసరావుపేట టౌన్: ట్రాఫిక్ కానిస్టేబుల్స్, పోలీస్ సిబ్బందికి క్యాప్స్, కళ్లజోళ్లు, విజిల్స్‌ను పల్నాడు జిల్లా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ మిట్టపల్లి రమేష్ పంపిణీ చేశారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ఎండ నుంచి ఉపశమనం కలుగుతుందన్నా భావనతో అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ విజయభాస్కరరావు, సీఐ వీరేంద్రబాబు పాల్గొన్నారు.

### నిందితురాలి అరెస్ట్

నరసరావుపేట టౌన్: అక్రమ మద్యం కేసులో మహిళను అరెస్ట్ చేసి, ఆమె వద్ద నుంచి 14 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఎస్‌ఐ సురేంద్రబాబు శుక్రవారం తెలిపారు. ఇక్కుర్రు గ్రామంలో మద్యం విక్రయిస్తున్నారన్నా సమాచారం మేరకు తనిఖీ చేసి మద్యం కలిగి ఉన్న బాలమ్మను అరెస్ట్ చేశామన్నారు. నిందితురాలిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్‌ఐ తెలిపారు.

### వరి కుప్ప దగ్ధం

రొంపిచర్ల: మండలంలోని గోగులపాడు గ్రామానికి చెందిన దొడ్డా వెంకటరెడ్డి కౌలు పొలంలో 1.15 సెంట్ల వరిపంట కుప్పను గుర్తుతెలియని వ్యక్తులు గురువారం రాత్రి నిప్పంటించారు. సుమారు రూ.లక్ష రూపాయలు నష్టం వాటిల్లింది. సమాచారం అందుకున్న రొంపిచర్ల ఎస్‌ఐ సురేష్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కౌలు రైతు దొడ్డా వెంకటరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

### నేడు లక్ష్మీగణపతి ఆలయ వార్షికోత్సవం

నాదెండ్ల: గణపవరంలోని శ్రీ లక్ష్మీగణపతి దేవస్థానం శనివారం రెండో వార్షికోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం అలంకరణ, విశేష పూజ, అర్చన, అభిషేకాలు, అనంతరం మహా అన్నదాన నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆలయాన్ని విద్యుత్‌దీపాలతో అలంకరించారు. రాత్రి భారీ విద్యుత్‌ప్రభ ఏర్పాటు చేయనున్నారు.

### ప్రచార భేరి ప్రారంభం



నరసరావుపేట ఈస్ట్: ప్రజా వ్యతిరేక బీజేపీని సాగనంపుదాం.. దేశాన్ని కాపాడుకుందామని సీపీఐ జిల్లా కార్యదర్శి కాసా రాంబాబు, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యురాలు డి.శివకుమారి పేర్కొన్నారు. వామపక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన మోదీని గద్దె దింపండి– దేశాన్ని కాపాడండి నినాదంలో చేపట్టిన ప్రచార భేరీలో భాగంగా శుక్రవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. మెయిన్‌రోడ్డులోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వామపక్షాల నాయకులు వైదన వెంకట్, ఉప్పలపాటి రంగయ్య, షేక్.సిలారు, రబ్బానీ పాల్గొన్నారు.

# అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా పాలన

**ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు**



ఎన్‌ఆర్‌టీ రోడ్డులో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

వినుకొండ(నూజెండ్ల): ఆధునిక భారతదేశం కోసం అలుపెరగని పోరాటం చేసిన గొప్ప ఆర్థికవేత్త, రాజకీయవేత్త డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కొనియాడారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని నరసరావుపేట రోడ్డులోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని ప్రజలందరికి సమన్యాయం చేస్తున్నారని చెప్పారు. పేద, బడుగు, బలహీన వర్గాల ఆర్థికాభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సుపరిపాలన అందజేస్తున్నారని చెప్పారు.

**పలు పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో....**

సీపీఐ ఆధ్వర్యంలో శివయ్య స్థూపం సెంటర్‌లో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి వేడుకల్లో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు పాల్గొని అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ(ఎంఎల్) లిబరేషన్, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బొల్లా వెంకట కోటయ్య సత్యవతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఫౌండేషన్ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్ దళిత గిరిజన కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మాచర్ల బుజ్జి, కాకాని అప్పారావు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. గోకనకొండలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచి వల్లెం శ్రీనివాసరావు, ఎంపీటీసీ నక్కా ఏడుకొండలు పాల్గొన్నారు. విఠంరాజుపల్లిలో ఆయన విగ్రహం వద్ద మాలమహానాడు ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

**ఈపూరు మండలంలో...**

ఈపూరు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఈపూరు శాఖ గ్రంథాలయంలో ఆయన చిత్రపటానికి చైతన్యగోదావరి గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ ఎ.రమణరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు. అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని కొండ్రముట్ల ఎస్సీ కాలనీలో మాలమహానాడు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పులిహోర పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాలమహానాడు మండల అధ్యక్షులు పెనుమాల వెంకట్రావు, కమిటీ సభ్యులు అంబటి అంకారావు, కోటేశ్వరరావు, గుమ్మా రాజేష్, అంబటి కిరణ్ పాల్గొన్నారు.

**గిరిజన ఉద్యోగులు నివాళి**

నరసరావుపేట: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటం వద్ద పూలమాల వేసి వర్కింగ్ ప్రెసిడెంట్ బాలూనాయక్ నివాళులర్పించారు. కార్యక్రమంలో గబ్రూ నాయక్, హనుమానాయక్, మంత్రూ నాయక్, సురేష్ నాయక్, ఆంజనేయులు, రమణా నాయక్ పాల్గొన్నారు.

**శావల్యాపురంలో..**

శావల్యాపురం: మండలంలోని ముండ్రువారిపాలెం, వేల్పూరు, కారుమంచి గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం శావల్యాపురంలో బహుజన సమాజ దళిత ఐక్యవేదిక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్‌ఐ గల్లా రవికృష్ణ పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోటయ్య, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు రవితో పాటు జుంజు యోహను, ముట్లూరు సత్యం, నాగబాబు, ప్రశాంత్, కేవీఆర్ మోహన్‌చంద్, పత్తిపాటి కోటిలింగం, పొట్టిపాటి శ్రీను, యల్లమంద,ఆనందరావు, కందుకూరి శ్యాంబాబు, ఎం.రాజశేఖర్, మణిరత్నం పాల్గొన్నారు.

**యడ్లపాడు మండలంలో..**

యడ్లపాడు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు యడ్లపాడు మండలంలో ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఎస్.నాగమల్లేశ్వరరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పిడతల ఝాన్సీ, వైఎస్సార్ సీపీ నాయకుల దయాసాగర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ పి.రాంబాబు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారి గోపీనాయక్, వైఎస్సార్ క్రాంతిపథంలో ఏపీఎం జీవన్, యడ్లపాడు శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి సీహెచ్ అంజమ్మ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు.

**బొల్లాపల్లి మండలంలో..**

బొల్లాపల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని శుక్రవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచి జ్యోత్స్న, ఇన్‌చార్జి ఎంపీడీఓ టి.పార్వతి, అధికారులు శ్రీహరి, ఆంజనేయరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు బత్తి గురవయ్య, జార్జి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండంలోని వెల్లటూరు, రేమిడిచర్ల సచివాలయాల్లో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. కార్యక్రమాల్లో సర్పంచులు ఎం.చిన్నవీరయ్య, వి.బ్రహ్మానాయక్, కె.లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శి బి.ధనలక్ష్మి పాల్గొన్నారు.

**దళిత బహుజనుల ఆధ్వర్యంలో ర్యాలీ..**

దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు డాక్టర్ గోదా రమేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్ఎస్ ఎన్ కళాశాల నుంచి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వరకు కనక తప్పెట్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**మాలమహానాడు ఆధ్వర్యంలో..**

మాలమహానాడు పీవీ రావు కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రెసిడెంట్ బోరుగడ్డ అంబేడ్కర్ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కోపేల రమేష్, ఉమ్మడి గుంటూరు జిల్లా అధికార ప్రతినిధి గంటేనపాటి గాబ్రియేలు, నేలటూరి మురళీ, కారంపూడి ఆనందరావు పాల్గొన్నారు. అలాగే జైభీమ్ ఆధ్వర్యంలో 12వ వార్డు షాలెంనగర్ స్కూలు వద్దనున్న అంబేడ్కర్ విగ్రహం వద్ద నాయకులు, కార్యకర్తలు, బీసీ సంఘాల నాయకులు నివాళులర్పించారు.

**జేఎన్‌టీయూ ఎన్ ఇంజినీరింగ్ కళాశాలలో..**

నరసరావుపేట ఈస్ట్: అంబేడ్కర్ జయంతి వేడుకలను శుక్రవారం జేఎన్‌టీయూ–ఎన్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించారు. ఆయన చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్.శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.శోభన్‌బాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**భీమ్ భారత్ ఆధ్వర్యంలో...**

భీమ్ భారత్ పల్నాడుజిల్లా శాఖ ఆధ్వర్యంలో మెయిన్‌రోడ్డులోని డాక్టర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంస్థ జిల్లా అధ్యక్షుడు ఉస్తేల బుల్లెబ్బాయి, ప్రధానకార్యదర్శి మంద బాబు, ఉపాధ్యక్షుడు జానీ బాషా తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**రొంపిచర్లలో..**

రొంపిచర్ల: స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి వేడుకలలో ఎంపీపీ గడ్డం బాలనాగమ్మ వెంకట్రావు, జెడ్పీటీసీ సభ్యుడు పిల్లి ఓబుల్ రెడ్డి, ఎంపీడీఓ కె.మ్యాథ్యూబాబు, స్థానిక సుబ్బారెడ్డి కాలనీలో నిర్వహించిన వేడుకల్లో ఎస్‌ఐ సురేష్, గ్రామ సర్పంచి తిప్పగుడిశ జయమ్మ, పల్నాడు జిల్లా వైఎస్సార్ సీపీ యువజన విభాగం అధ్యక్షుడు పడాల సాంబశివారెడ్డి, గ్రామసచివాలయంలో జలజీవన్ మిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో సర్పంచి తిప్పగుడిశ జయమ్మ, వీఆర్‌ఓ పడాల సుబ్బారెడ్డి, గ్రామ కార్యదర్శి నాగేశ్వరరావు, జలజీవన్ మిషన్ డీడబ్ల్యూఎస్ సి.రమేష్, మండల కో–ఆర్డినేటర్ బాబూరావు పాల్గొన్నారు. నల్లగార్లపాడు, మాచవరం, మర్రిచెట్టుపాలెం గ్రామాలలో డీబీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో తహసీల్దార్ జి.అంకారావు ముఖ్య అతిథిగా పాల్గొని అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**ఆర్టీసీ డిపో గ్యారేజ్ ఆవరణలో..**



మాట్లాడుతున్న జిల్లా రవాణా అధికారి శ్రీనివాసరావు

నరసరావుపేట: ప్రపంచంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలి అని ఆర్టీసీ పల్నాడు జిల్లా రవాణా అధికారి ఎన్‌వీ శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆర్టీసీ గ్యారేజ్ ఆవరణలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయనతో పాటు పలువురు ఆర్టీసీ డిపో మేనేజర్లు హాజరై అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పిడుగురాళ్ల, నరసరావుపేట డిపో మేనేజర్లు ముక్తేశ్వరరావు, బత్తుల వీరాస్వామి, సంఘ నాయకులు జి.రవికుమార్, ఎ.చిన్న, పీడీ ఇన్‌చార్జి ప్రసాద్ పాల్గొన్నారు. మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి నాయకులు సాల్మన్ యోహాన్, మల్లయ్య, అక్కయ్య, పిట్ట ఏసు జీవరత్నం పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగం కార్మికులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఇంజినీరింగ్ విభాగం అధ్యక్షులు షేక్ అల్లాబక్షు, జిల్లా ఉపాధ్యక్షులు జి.రవిబాబు, మండల అధ్యక్షుడు సిలార్ మసూద్, సోమశేఖర్ వాసు, రంగా పాల్గొన్నారు.

**కోర్టు ఆవరణలో.. జయంతి**



అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జడ్జి తౌషిద్‌హుస్సేన్, న్యాయవాదులు

వినుకొండ(నూజెండ్ల): స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయవాద సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. జూనియర్ సివిల్ జడ్జి ఎ.తౌషిద్‌హుస్సేన్ పాల్గొని అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు చాగంటి వీరాంజనేయ చౌదరి, ఉపాధ్యక్షులు మారెళ్ల సీతారామాంజనేయులు, సెక్రటరీ కొత్తకోట హనుమంతరావు, జాయింట్ సెక్రటరీ పీవీ రమణారెడ్డి, ట్రెజరర్ కాకాని నాగేశ్వరరావు పాల్గొన్నారు.

**న్యాయవాదుల నివాళి**

నరసరావుపేట: అంబేడ్కర్‌కు న్యాయవాదులు ఘనంగా నివాళులఅర్పించారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం బార్ అసోసియేషన్ హాలులో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు తెలిపారు.



నరసరావుపేటలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



బొల్లాపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళి



రొంపిచర్ల ఎంపీడీఓ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ తదితరులు



ఈపూరులో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న అంబేడ్కర్ యూత్ సభ్యులు



నరసరావుపేటలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న బాలూనాయక్ తదితరులు



శావల్యాపురంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న యూత్ సభ్యులు



యడ్లపాడు తహసీల్దార్ కార్యాలయంలో నివాళి



నరసరావుపేట పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జైభీమ్ నాయకులు



జేఎన్‌టీయూ–ఎన్ కళాశాలలో డాక్టర్ అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సిబ్బంది

# జగనన్న పాలనలో అన్ని వర్గాలకు మేలు

- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని
- పట్టణంలో గడప గడపకు మన ప్రభుత్వం



ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని

చిలకలూరిపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతోందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని చెప్పారు. పట్టణంలోని 37వ వార్డు పరిధిలోని పండరీపురంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. మంత్రి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ రూ.16వేల కోట్లతో గ్రామ స్థాయిలో వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణం నుంచి మెడికల్ కళాశాలల నిర్మాణం వరకు ఎంతో పకడ్బందీగా చేపడుతున్నామని వివరించారు. ప్రతి ఒక్కరికీ సొంతింటి కల నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం అందరికీ ఇళ్లు, జగనన్న కాలనీలు నిర్మిస్తోందని పేర్కొన్నారు. జగనన్న కాలనీలలో పేదవారి సొంతింటి కలలు సాకారం అవుతాయని వివరించారు. ప్రజా సంక్షేమం కోసం ఎంతో చేస్తున్న ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాల్సిన అవసరం ఉందని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, వార్డు ఇన్‌చార్జి కిలారు అశోక్, వార్డు అధ్యక్షుడు కామేశ్వరరావు పాల్గొన్నారు.

# పీఏసీఎస్‌లకు త్రిసభ్య కమిటీలు నియామకం



మంత్రి విడదల రజినితో నూతనంగా నియమితులైన సొసైటీల అధ్యక్షులు

యడ్లపాడు: గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు సేవలందించేందుకు కీలకమైన సహకార సంఘాలకు త్రిసభ్య కమిటీల్లో మార్పు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. రాష్ట్ర ప్రిన్సిపల్ కార్యదర్శి చిరంజీవిచౌదరి ఈ ఉత్తర్వులను గురువారం జారీ చేశారు. దీంతో చిలకలూరిపేట నియోజక వర్గంలోని ఆరు సొసైటీలకు నూతన కమిటీలను ఖరారు చేస్తూ ప్రకటించారు. ఈ నేపథ్యంలో సొలస సొసైటీలో పాత కమిటీనే కొనసాగిస్తుండగా, మిగిలిన రెండు సొసైటీల్లో మార్పులు జరిగాయి. అయితే ఈ మూడు సొసైటీల్లోని కమిటీ సభ్యులు ఈ ఏడాది జూన్ 30 తేదీ వరకు కొనసాగనున్నారు. కొత్తగా మార్పు చేసిన యడ్లపాడు సొసైటీ చైర్మన్‌గా బసల శివరామకృష్ణ (చెంఘీజ్‌ఖాన్‌పేట), రావూరి నిర్మల (తిమ్మాపురం), కొండేటి అంకయ్య(జాలాది) పర్సన్లుగా నియమించారు. అలాగే మర్రిపాలెం సొసైటీ చైర్మన్ ఓరుగంటి పూర్ణయ్య(ఉన్నవ), వలేటి ఉదయ్‌కిరణ్(మర్రిపాలెం), షేక్ మస్తాన్‌వలి (బోయపాలెం) నియమిస్తూ ఉత్తర్వులు వచ్చాయి.

**సొసైటీ అధ్యక్షుల నియామకం**

చిలకలూరిపేట: నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల అధ్యక్షులను ప్రభుత్వం నియమించింది. ఇందులో భాగంగా కొమరవల్లిపాడు పీఏసీఎస్ అధ్యక్షుడిగా కొండవీటి ఆంజనేయులు, మురికిపూడి సొసైటీ అధ్యక్షుడిగా ఆరుమళ్ల వెంకటశివ, నాదెండ్ల సొసైటీ అధ్యక్షుడిగా కురుగుంట్ల వెంకటరెడ్డి, గణపవరం సొసైటీ అధ్యక్షుడిగా మంగు ఏడుకొండలు నియమితులయ్యారు. వీరు శుక్రవారం పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజినికి కృతజ్ఞతలు తెలిపారు.

### అగ్నిప్రమాదాలపై అవగాహన



వినుకొండ టౌన్: అగ్నిప్రమాదాలపై ప్రజలకు అవగాహన ఉండాలని గుడ్‌షెపర్డ్ పాఠశాల డైరెక్టర్, వైద్యులు జి.ఇన్నారెడ్డి పేర్కొన్నారు. స్థానిక అగ్నిమాపక శాఖ కార్యాలయంలో అగ్నిమాపక వారోత్సవాలను శుక్రవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ 100, 104, 108 నెంబర్లకు ప్రస్తుతం ప్రజలలో ఉన్న అవగాహనతో పాటు 101 నంబరుకు ఉన్న ప్రాధాన్యాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. అగ్నిప్రమాదాలు, విపత్కర పరిస్థితులు సంభవించినప్పుడు 101 నంబరుకు ఫోన్ చేయడం ద్వారా సమాచారాన్ని సకాలంలో అగ్నిమాపక సిబ్బందికి చేరవేయవచ్చన్నారు. తొలుత అగ్నిమాపక వారోత్సవాల ప్రతులను సిబ్బందితో కలసి ఆయన ఆవిష్కరించారు.

అనంతరం అగ్నిమాపక యంత్రాల వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీఎస్‌ఎఫ్ ఎం.శ్రీనివాసరావు, డీటీపీ రమణారెడ్డి, ఎల్‌ఎఫ్‌లు డి.ప్రకాష్‌రావు, ఎ.వెంకటేశ్వర్లు, ఎఫ్‌ఎంలు కేశవబాబు, ప్రభాకర్‌రెడ్డి, కోటేశ్వరరావు, మస్తాన్, మల్లికార్జునరావు పాల్గొన్నారు.



# కొనసాగుతున్న జగనన్నే మా భవిష్యత్



నరసరావుపేట రామిరెడ్డిపేటలో స్టిక్కర్లను ప్రదర్శిస్తున్న సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు



బొల్లాపల్లిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ, సచివాలయ కన్వీనర్లు

నరసరావుపేట: జగనన్నే మా భవిష్యత్.. నువ్వే మా నమ్మకం జగనన్న కార్యక్రమాన్ని శుక్రవారం గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు పలు వార్డుల్లో నిర్వహించారు. స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులతో కలసి వెళ్లి, ప్రతి గడప గడపకు వెళ్లి ఐదు ప్రశ్నలతో ప్రజల అభిప్రాయాలను స్వీకరించారు. వారిచే మిస్‌డ్ కాల్ చేయించి వారి అనుమతితో ఇళ్లకు స్టిక్కర్లు అంటించారు. ఇంటింటికి వెళ్లి పథకాలపై అవగాహన కల్పించారు. సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత జగన్‌కే దక్కుతోందన్నారు.

బొల్లాపల్లి: జగనన్నే మా భవిష్యత్– మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం 8వ రోజు శుక్రవారం నిర్వహించారు. ఎంపీపీ బత్తి రాములు ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి సంక్షేమ ప్రగతి గురించి వివరించారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు అవినాష్‌రెడ్డి, నారాయణరెడ్డి, ఖాదర్, నరేష్ పాల్గొన్నారు.

**రొంపిచర్లలో..**

రొంపిచర్ల: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. సంతగుడిపాడులో నిర్వహించిన కార్యక్రమంలో కన్వీనర్‌లు చింతగుంట అంజిరెడ్డి, కాటా రామిరెడ్డి, చిలికేపల్లి సుబ్బారెడ్డి, వి.కోటిరెడ్డి పాల్గొన్నారు.

### వ్యక్తిపై దాడి

చిలకలూరిపేట టౌన్: పాతకక్షల నేపథ్యంలో వ్యక్తిపై ఇద్దరు దాడి చేసి గాయపరిచిన ఘటన పట్టణంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. అర్బన్ పోలీసులు తెలిపిన వివరాలు.. పట్టణంలోని వడ్డెరపాలేనికి చెందిన గుంజి సుబ్బారావు బైక్‌పై తమ్ముడు తేజాతో కలిసి ఇంటికి వెళ్తుండగా అదే ప్రాంతానికి చెందిన పి.శ్రీనివాసరావు, కె.శ్రీనివాసరావు, వారి వాహనాన్ని అడ్డగించి రాయితో సుబ్బారావు తలపై మోది గాయపరిచారు. గాయాలపాలైన సుబ్బారావును చిలకలూరిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### లూథరన్ చర్చికి విరాళం



నాదెండ్ల: నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అన్న యేసుక్రీస్తు మాటలను ప్రతి ఒక్కరూ జీవితంలో పాటించాలని జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా చెప్పారు. నాదెండ్లలోని ఎసిఫానియా లూథరన్ చర్చికి చిలకలూరిపేట జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.50వేల చర్చి పాస్టర్ బి.మోహన్‌రావుకు శుక్రవారం అందించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు గొంటు శ్రీనివాసరెడ్డి, చల్లా యజ్ఞేశ్వరరెడ్డి, కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, మాజీ కౌన్సిలర్ అబ్దుల్‌రాఫ్, సంఘ పెద్దలు విప్పర్ల చెంచు, రాయిపూడి చెంచురాజు, పుల్లగూర ఏసు, పున్నారావు, కుడారి విజయ్, ఆగస్టీన్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.